# దీపావళి కానుక

రచన:
శ్రీ. ఇందల లింగమూర్తి.

పండుగలన్నిటిలోకి ఆనందాన్ని యిచ్చేది బాగా డబ్బు ఖర్చు అయ్యేది దీపావళి పండుగ. ఆ రోజు చీకటి పడుతుంది అనగా ఎటు చూచినా టపాకీల శబ్దాలతో. వెన్నెలలు వెదజల్లే మతాబులు చిచ్చుబుడ్ల కాంతులతో ఎంతో ఆనందంగా ఉండి పట్నం అంతా. దీపావళికి అత్తవారింటికి వచ్చిన మూర్తి షికారుకై వీధిలోకి బయలు దేరాడు. అప్పుడే చెప్పింది అత్త 'జాగ్రత్త నాయనా! వెనుక ముందు చూచుకొనిపోయి తొందరగా వచ్చేయ్!' అని. అతని గ్లాస్కో పంచె, బంగాళీ లాల్చి, సిల్కు పైజామా, చేతికి రిస్టు వాచ్ చూచేవాళ్ళ కంటికి అచ్చు దేవదాసులా తయారయాడు. పంచె చెంగు ఒక చేత్తో పట్టుకుని జాగ్రత్తగానే నడుస్తున్నాడు దీపావళి కాబట్టి. ఒకచోట హఠాత్తుగా ఆగిపోయినంత ఆవశ్యకత అతనికేం కలిగిందోమరి! ప్రక్కకు తప్పుకొని నిల్చున్నాడు. ఎదురు యింటిలో అమ్మాయిని చూచి గాబోసు ఆగాడు. తదేక దీక్షతో ఆమె వైపు చూస్తున్నాడు. ఆమెను ఎప్పుడో చూచాడుకాని ఎవరో గుర్తుకు తెచ్చుకోలేక పోతున్నాడు. ఆమెకూడా యితన్ని చూచి గుర్తుకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుంది. ఒకరికొకరు యింకా గుర్తుకు రాకపోయినా వారి చూపులు మాత్రం సంభాషిస్తున్నట్టున్నాయ్. దీపావళి సందడిలో యివన్నీ యెవరు పరికిస్తారు? మధ్య మధ్య పటాకీల శబ్దాలు మూర్తిని భయపరుస్తున్నా. ప్రక్కకు తప్పుకొని నిల్చున్నాను కదా అన్న ధైర్యం వలన వాటిని లెక్కచేయకుండా ఆమె వైపు అదే పనిగా చూస్తున్నాడు. అనేక రంగులతో వెలుగుతూన్న చిచ్చుబుడ్డీ కాంతిలో ఆమె మోము ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. మూర్తి పూర్తిగా ప్రపంచాన్నే మరచిపోయే స్థితికి వచ్చాడు. ఇంతకుముందు అనేకమంది కన్యలను, యింతకంటె అందమయినవారిని కూడా చూచాడు కాని తనుమాత్రం ఆకర్షింపబడలేదు. ప్రేమను దక్కించుకోవాలంటే కొన్ని కష్టాలను ఎదుర్కోవాలి అన్నట్లుగా 'పాపం'! యింతలో కాల్తున్న చిచ్చుబుడ్డీ 'ఢన్' మని ప్రేలటం. 'అమ్మా!' అంటూ మూర్తి క్రింద పడటం ఒకేసారి జరిగాయి.

రంగయ్య మూర్తిని లోపలకు తీసుకుపోయి తగిన చికిత్స చేశాడు. చెంపమీద గాయం తగలటంవలన ఆ భాగం అంతా మాడిపోయి నల్లయిపోయింది. బాధ యెక్కువగానే ఉండొచ్చు. కాని అతను స్పృహ తప్పియున్నాడు. అతని గాయాన్ని చూస్తూ అశ్రుగుణాలను రాలుస్తున్న కుమార్తెను చూచి పాపం! చాలా మెత్తని హృదయం ఆమెదని పరాయివాళ్ళకు కలిగిన కష్టాలను చూచి సహించలేదని అనుకున్నాడాపెద్దాయన. అంతేగాని ఆమె హృదయంలో ఉన్న లో తలంపులు అతనికి మాత్రం ఏం తెలుసు?

'బలంగానే గాయం తగిలిందేంటి? నాన్నగారూ!' అంది.

'ఔను సుశీ! కొన్నాళ్ళపాటు బాధ పడవలసి ఉంటుంది. పాపం! యెందుకు బయలుదేరాలి యీ పండగ రోజు. ఇంతకూ యీ వేళను యీ సంఘటన జరగాల్సి వుంది. పెళ్ళయి ఆరు మాసాలయినా కాలేదు.

'ఈయన మీకు పరిచయిస్తులే కాబోలు!'

'ఔను సుశీ! మన సరోజ లేదూ! ఆవిడ భర్త గారీయన దీపావళికి అత్తవారింటికి వచ్చినట్టున్నాడు.'

ఇప్పుడంతా అర్థమయింది సుశీలకి. ఒకనాడు సరోజ యింట్లోనే యితన్ని చూచింది. పంచె కట్టడంవల్ల పోల్చలేక పోయివుంటుంది. అప్పుడే అతను తనవైపు సాలోచనగా చూడటం సుశీలకి బాగా జ్ఞాపకంవుంది. ఇంత స్వల్ప పరిచయం వుండటంవల్లనే యిరువురు ఒకరినొకరు జ్ఞాపకం తెచ్చుకోలేక పోయారు. తనను చూడాలన్న వాంఛతో నిలచిపోయి కదా యిలా గాయపడ్డాడని సుశీల యెంచి నొచ్చుకుంది. గాయపడకముందే తనవైపు చూచి మూర్తి రెండు మూడు సార్లు చిన్నగా నవ్వటం గమనించింది. తనెలా నవ్వుతుంది. ఒంటరిగా లేదే! ఉన్నా ప్రప్రథమంలో అంత చనువు యిస్తుందా? చివరకు నిరాశచెంది తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు మూర్తే. కాని దృష్టి మాత్రం మరొక వైపు మార్చలేదు.' అని మరొకసారి అంతా జ్ఞాపకం తెచ్చుకుంది.

For 1962

PICTORIAL PHOTO-OFFSET CALENDARS!
VERY HIGH QUALITY OFFERED AT RIGHT PRICE :

*PLEASE CONTACT :*

THE ORIENT LITHO PRESS

**P. P. No. 17 SIVAKASI. (S.I.)**

**( CORRESPONDENCE IN ENGLISH )**

కళ్ళు తెరిచేసరికి తన భార్య సరోజ ప్రక్కన కూర్చుండటం గమనించాడు మూర్తి. ఆమె నెందుకో అలా పరీక్షగా చూచాడు. నిరాశతో తలను వంచుకున్నాడు. తను అన్వేషిస్తున్న పరికరం కనుపించలేక పోవటమేమో అతని నిరాశకు కారణం. రోజులు గడుస్తున్నాయి. ఎప్పుడూ ఆలోచనా నిమగ్నుడై వుండేవాడు మూర్తి.

ఎప్పుడూ ఆనందంతో కాలాన్నడిపే సుశీల దిగులుగా ఉంటూండడం రంగయ్య కాశ్చర్యం కలిగింది. 'ఏమమ్మాయ్! రెండు మూడు రోజులయి నీరసంగా కనుపిస్తున్నావ్?' అన్నాడు చుట్ట కాలుస్తూ.

'ఏం లేదు నాన్నగారూ! కాని...ఆయన కెలా వుంది?'

'అంటే...మూర్తికా? కొద్దిగా బాగుంది. యేం భయం లేదు.'

అని చెప్తూ ఆమె ముఖ లక్షణాలు పరీక్షింప సాగాడు.

ఆమెకు మూర్తి పైగల అభిమానానికి కారణం అవగాహన చేసుకోలేక పోతున్నాడు. మూర్తి అస్వస్థతకై ఆమె బాధ పడుతూన్నట్లు గుర్తించాడు. కాని ఆ విషయాన్ని అడిగి ఆమెను ఆవేదన పరచటం అతనికి యిష్టం లేదు.

సరోజ యింటికి పోయివస్తానని సుశీల అడుగుతుంటే ఆమె కుతూహలాన్ని యింతకుముందే అర్థం చేసుకున్న రంగయ్య సరే నన్నాడు. అవివాహిత అయినప్పటికీ ఆమె సంతోషానికి అడ్డురావటం అతని ఉద్దేశ్యం కాదు.

'రావే! సుశీ!' అని ఆమెను ఆహ్వానించిన సరోజ మాటలకు వచ్చిన వారెవరా అని ఒకసారి చూచాడు. మూర్తి హృదయంలోని కారు చీకటి పటాపంచలైనట్లు ఒక్కసారి లేచి కూర్చున్నాడు. తను వెదుకుతున్న పరికరమే కళ్ళ యెదుటపడింది. ఇంక కావలసిందేమిటి? ఇంతవరకు లేని ఉత్సాహం యిపుడెలా కలిగిందని సరోజ ఆశ్చర్యపోయింది.

'ఏమే సరూ! యిపుడెలావుందే బావగార్కి?' చనువుగా అడిగింది సుశీల.

'ముద్దిగా బాగుందే సుశీ?'...

'దాహం!!... వేడి నీళ్ళు తీసుకురా సరూ!' అన్నాడు ఆయాసంతో మూర్తి, ఆమె నెలాగయినా అచటినుండి పంపేయాలన్న ఉద్దేశ్యంతో అని ఉండాలి మరి.

'ఉండవే! సుశీల' యిప్పుడే వస్తానంటూ నీళ్ళు తీసుకురావటానికి వెళ్ళిపోయింది సరోజ. సుశీల ఒంటరిగా అతనివద్ద ఉండటానికి భయపడుతున్నా ఆమె హృదయం మాత్రం ధైర్యం చెప్తానే వుంది. మూర్తి వైపు ఓరగా చూచింది. అతను తన వైపు తదేక దీక్షతో చూస్తూ చిరునవ్వు నవ్వాడు. ఆ చిరునవ్వులోని అంతరార్థం తెలుసుకోలేక పోయింది సుశీల. తను నవ్వాలనుకుంది కాని ధైర్యం చాలిందికాదు.

'ఒక్కసారి నవ్వవ్?'


'ఎవరికి చెప్తున్నారు?... అన్నివైపుల దృష్టిని సారించింది. తనకు ఎవరూ కనుపించలేదు. తనకేగామోసు ననుకొని అతని వైపు మరోకసారి చూచింది. మళ్ళీ నవ్వాడు మూర్తి. అతని నవ్వుకు వశమై సుశీల నవ్వు ఆపుకోలేకపోయింది. ఒక్కసారి నవ్వింది. అతని ఆశయం నెరవేరింది. ఎప్పుడూ నా దగ్గరే ఉండిపో సుశీ!' అతనికా సమయంలో యింత ధైర్యం ఎలా కలిగిందో వూహించండి మరి! ఆమె అతని ప్రవర్తన గురించి యేమనుకుందో మొదటినుండి కనిపెట్తోందిగా. అంచేత మంచి అభిప్రాయాన్నే తీసుకుంది.

'మీవద్ద నేనెలా వుంటాను? మీకు వివాహమయింది.

భార్య వుంది. మరి నేనా?...మా నాన్నగారి ఆధీనంలో వున్నాను. సిగ్గుపడుతూనే చెప్పింది. ఆమె అభిప్రాయాన్ని తెలివిగా అప్పజెప్పింది మూర్తి మాత్రం తక్కువవాడా? అతనుకూడా అర్థం చేసుకున్నాడు. ఇంతలో సరోజ ప్రవేశించడంతో సంబాషణ అంతమయింది.

సుశీల మూర్తిని విడిచి వెళ్ళిపోయిందేకాని మనసంతా అతని వైపేవుంది. ఆనాటివారినవ్వులు ప్రేమానుబంధాలయ్యాయ్.


తంతి : "ROYAL" P. B. No. 9




* శ్రేష్ఠమైన రకం
* చిరకాలం మన్నిక
* తక్కువ ధర
* చక్కని అల్లిక

వగైరాలకు ప్రశస్తమైనవి.

*

రాయల్ బనియన్లు

తయారు చేయువారు :

రాయల్ నిట్టింగ్ కంపెనీ.,

తిరుప్పూర్ (S. Ry.)

ఏజెంట్లు:-శ్రీ వెంకటేశ్వరా టెక్స్‌టైల్స్ కంపెని, కావలి.

'సరూ! సుశీల రావటంలేదూ?' ప్రతిరోజూ, యిదే ధోరణిలో అడుగుతుండేవాడు మూర్తి.

'నాన్నా! మూర్తిగారి ఆరోగ్యం యెలా వుంది?' ప్రతిదినం ప్రశ్నించేది తండ్రిని సుశీల.

భర్త ప్రవర్తన సరోజకు, సుశీల సంచలనం రంగయ్యకు అగమ్యగోచరంగా తోచాయ్. కాని రంగయ్యకు మాత్రం అనుమానం లేకపోలేదు సుశీల మూర్తిని ప్రేమిస్తుందని. ఆమెను ఆ మార్గం నుండి తప్పించటం చాల కష్టం అని కూడా గుర్తించాడు. అయితే మాత్రం యేం చేయగలడు? మూర్తి వివాహితుడు. ఒక ఆలోచన తట్టింది. తన కుమార్తె సంతోషానికై భావికోసం సుశీలని రెండో భార్యగా స్వీకరించమని మూర్తిని ప్రాధేయపడాలని సంకల్పించుకున్నాడు. నిజంగా మూర్తి సుశీలకి తగిన వరుడు కూడాను. ఆస్థి వుంది. మంచి ఆరోగ్యం, చిత్రలేఖనంలో మంచి అనుభవం వుంది.

మూర్తిని చూడ్డానికని పోయాడు రంగయ్య. 'అమ్మాయ్! సరోజ! నీతో ముఖ్య విషయం ఒకటి మాట్లాడాలమ్మా!'

'చెప్పండి నాన్నగారు!' (వరుసకు చిన్న నాన్న)

'సరూ! సుశీల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఎప్పుడూ మీ ఆయనమీదే ధ్యాస. పిచ్చిదానిలా తయారైంది. యేం చెయ్యమంటావ్ చెప్పు!'

సరోజకి యిప్పుడర్థమయింది. ముందు తెలుసుకోలేని రహస్యాన్ని యిప్పుడవగాహన చేసుకుంది. 'మా ఆయన కూడా యెప్పుడూ సుశీలనే తలుస్తూంటారు నాన్నా!' అంటూంటే రంగయ్య ఆశ్చర్యపోయాడు.

'ఒక్కమాట సరూ! కోపం తెచ్చుకోకు. సుశీలని కూడా నీవద్దనే వుంచుకోరాదటమ్మా! నాకు మాత్రం యింకెవరున్నారు? ఒక్క అమ్మాయేకదూ?' దాని సుఖం కోసమేకదా ఈపని చేయటం?' అని ముక్తసరిగా తన భావాన్ని వెల్లడి చేశాడు.

'అంటే...సుశీలని కూడా మా ఆయనకిచ్చి వివాహం చేయటానికా? నా అభ్యంతరం యేమీలేదు నాన్నా? వారు ఒప్పుకుంటే సరే మా యిద్దరం ఒకే దగ్గర వుండటం నాకు సంతోషమే' అంటూ తనకు సుశీలపైగల అభిమానం వెల్లడి చేసింది. యింతలో ఆమె తల్లిదండ్రులు వచ్చి అన్ని సంగతులు తెలుసుకున్నారు. వారు కూడా మంచిదేనన్నారు. లేకుంటే యిద్దరికీ మనోవ్యాధి వస్తుందేమో అని...

'మూర్తి? నీ ఆరోగ్యం యెలావుందోయ్?' ప్రశ్నించాడు రంగయ్య.

'కొద్దిగా నయమయింది.' మూర్తి జవాబు.

'మా సుశీల నీ ఆరోగ్యం గురించి అడుగుతూంటుందోయ్?'

'నిజమే నండీ? అయితే తను ఒక్కసారి రాలేదే?'

'రాకేం నీ కిష్టమైతే యెప్పుడూ నీవద్దనే వుంచుకోవోయ్.'

'మీ ఉద్దేశం......' ఉత్సాహంతో లేస్తూ అడిగాడు మూర్తి.

'ఆమెను భార్యగా స్వీకరించవోయ్! మీ అత్తమామలు, సరోజకూడా ఒప్పుకున్నారు. సుశీల ఆనందాన్ని తీర్చడం నా విధి. అందుకే దీపావళి కానుకగా మా సుశీలను నీకు రెండో భార్యగా అప్పజెప్తున్నాము.' అన్నాడు రంగయ్య.

'నిజంగానా?...సరూ? ఒప్పుకున్నావా...?' అతని ఆనందానికి మేఱలేకపోయింది. సరోజ చిరునవ్వుతో 'మీ ఆనందమే నా ఆనందం' అంది. ఒక మంచి ముహూర్తాన సుశీల, మూర్తి వివాహం వైభవంగా జరిగిపోయింది. ఒకరోజు రాత్రి పడక గదిలో 'సుశీల! యీ స్వల్ప పరిచయంలో మనమనసు లొకటౌతాయని, నీవు దీపావళి కానుకగా నా అర్థాంగివై నా ప్రక్క కూర్చుంటావని యెప్పుడైనా అనుకున్నామా! ఇంతకూ దీపావళినాటి మన చూపులు, చిరునవ్వులే యింత కథను నడిపించాయి' అన్నాడు సుశీలతో.